**Enclosure 2**

తొలి పర్యావరణ సంబంధిత పరిశీలన

---

డాక్యుమెంటు స్థితి: ముసాయిదా

ప్రాజెక్టు నంబరు: 48434

సెప్టెంబర్ 2016

# IND: వైజాగ్- చెన్నై పారిశ్రామిక నడవా

# అభివృద్ధి కార్యక్రమము (విసిఐసిడిపి)

నాయుడుపేట ఆర్థిక మండలి ఉప పథకము – నాయుడుపేట పారిశ్రామిక క్లస్టరు కొరకు వృద్ధికారక వినియోగ సేవలు

కార్యనిర్వాహక సారాంశము

ఆసియా అభివృద్ధి బ్యాంక్ కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే తయారు చేయబడినది.

**ద్రవ్యము సమరూపకతలు**

(మార్చి 08, 2016 నాటికి)

| | | |
|---|---|---|
| ద్రవ్యము యూనిట్ | – | భారతీయ రూపాయి (రు.) |
| రు1.00 | = | $0.0149 |
| $1.00 | = | INR66.9940 |

| | |
|---|---|
| ADB- | ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్) |
| APIIC- | ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మరియు మౌలికవసతుల సంస్థ లిమిటెడ్ |
| BGL - | భూమట్టానికి దిగువన |
| BOD- | బయలాజికల్ ఆక్సిజెన్ డిమాండ్ |
| BIS - | బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ |
| CPCB- | కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి |
| DO - | కరిగిన ఆక్సిజన్ |
| DoE - | పర్యావరణము యొక్క విభాగము |
| PMC- | ప్రాజెక్టు యాజమాన్యము సలహాదారు |
| EA - | అమలు చేయు సంస్థ |
| EIA - | పర్యావరణ ప్రభావ విశ్లేషణ |
| EMP- | పర్యావరణ యాజమాన్య ప్రణాళిక |
| EMoP- | పర్యావరణ పర్యవేక్షణ ప్రణాళిక |
| ESO- | పర్యావరణ మరియు భద్రతా అధికారి |
| GoAP- | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము |
| GoI - | భారత ప్రభుత్వము |
| IEE - | తొలి పర్యావరణ సంబంధిత పరిశీలన |
| IMD - | భారతీయ వాతావరణశాస్త్ర విభాగము |
| IS - | భారతీయ ప్రమాణము |
| MFF- | మల్టీ ట్రాంచ్ ఫైనాన్షియల్ ఫెసిలిటీ |
| MoEF- | పర్యావరణము మరియు అడవుల మంత్రిత్వ శాఖ |
| MSL- | సగటు సముద్రమట్టము |
| MW - | మెగా వాట్ |
| NGO- | ప్రభుత్వేతర సంస్థ |
| NOx - | నైట్రొజెన్ యొక్క ఆక్సైడ్లు |
| APIIC- | ప్రాజెక్టు అమలు ప్రమాణము |

| | | |
|---|---|---|
| RF | - | రిజర్వుడు అడవి |
| ROW | - | రైట్ ఆఫ్ వే |
| PMSC | - | ప్రాజెక్టు యాజమాన్యము మరియు పర్యవేక్షణ సలహాదారు |
| SPCB | - | రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి |
| SPM | - | సస్పెండెడ్ పార్టికులేట్ మ్యాటర్ |
| SO2 | - | సల్ఫర్ డయాక్సైడ్ |
| SSI | - | చిన్న తరహా పరిశ్రమలు |

గమనికలు

(i) ఈ రిపోర్టులో, “$” అనగా యుఎస్ డాలర్లు అని అర్థము.

(ii) “INR” మరియు “Rs” అనగా భారతీయ రూపాయలు అని అర్థము.

ఈ తొలి పర్యావరణ సంబంధిత పరిశీలన అనేది ఋణగ్రహీత యొక్క డాక్యుమెంటు. ఇందులో వ్యక్తపరచబడిన అభిప్రాయాలు తప్పనిసరిగా ఆసియా అభివృద్ధి బ్యాంకు యొక్క డైరెక్టర్ల మండలి, యాజమాన్యం లేదా సిబ్బంది యొక్క అభిప్రాయాలుగా భావించనవసరము లేదు మరియు స్వభావరీత్యా ప్రాథమిక స్థాయివి అయి ఉండవచ్చు.

ఏదేని దేశము యొక్క కార్యక్రమాన్ని గానీ లేదా వ్యూహమును గానీ తయారు చేయుటలో, ఏదేని పథకానికి ఆర్థిక సహాయాన్ని అందించుటలో, లేదా ఏదేని నిర్దిష్ట ప్రదేశము లేదా భౌగోళిక ప్రాంతమునకు ఏదేని హోదా లేదా సూచిక కల్పనలో, ఏదేని ప్రదేశము లేదా ప్రాంతమునకు చట్టబద్ధత లేదా హోదాను కల్పించుటకు ఆసియా అభివృద్ధి బ్యాంకు ఎటువంటి ఉద్దేశ్యమునూ కలిగియుండదు.

## కార్యనిర్వాహక సారాంశము

1. ఆర్థిక ఎదుగుదల మరియు ఉపాధి అవకాశాల ఉత్పన్నమును ఉత్తేజితం చేయుట కోసం, మౌలిక వసతుల అభివృద్ధి మరియు పాలసీ మరియు సంస్థాగత సంస్కరణల కొరకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు మద్దతును ఇవ్వాలని విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక నడవా అభివృద్ధి కార్యక్రమము (విసిఐసిడిపి) ప్రతిపాదిస్తున్నది.

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క మొత్తం సముద్ర తీరం వెంబడి అటు ఉత్తరం నుండి దక్షిణం వరకూ 800 కిలోమీటర్ల మేర నడుస్తూ 49.4 మిలియన్ల జనాభా కలిగియున్న మరియు 160,205 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణముతో సాగే విశాఖపట్నం - చెన్నై పారిశ్రామిక నడవా (విసిఐసి) వెంబడి తయారీ రంగము యొక్క ఎదుగుదల పెంపుదలకు విసిఐసిడిపి సహాయము చేస్తుంది. ఈస్ట్ కోస్ట్ ఆర్థిక కారిడార్ లో VCIC ఒక భాగం, ఇది భారతదేశం యొక్క మొదటి తీరప్రాంతపు ఆర్థిక కారిడార్, మరియు భారతదేశం యొక్క కొత్త కార్యక్రమాలు అయిన "యాక్ట్ ఈస్ట్ పాలసీ" మరియు "మేక్ ఇన్ ఇండియా" లను భరోసాతో ముందుకు తీసుకుపోయే కీలక పాత్ర పోషించడంలో చొరవ చూపడమైనది. "యాక్ట్ ఈస్ట్ పాలసీ", భారత ఆర్థిక వ్యవస్థను ఆగ్నేయ ఆసియా దేశాల అసోసియేషన్ యొక్క డైనమిక్ ప్రపంచ ఉత్పత్తి నెట్ వర్క్ లతో అనుసంధానం చేసే అభివృద్ధి సాధించటంలో ఒక తొలి అడుగు.

3. VCICDP తయారీ రంగ వృద్ధిలో విస్తరణకు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అధిక నాణ్యత గల ఉద్యోగాలను సృష్టించి ఆంధ్ర ప్రదేశ్ (GoAP) ప్రభుత్వం యొక్క కొనసాగుతున్న ప్రయత్నాలను పూర్తి చేయుటలో సహకరిస్తుంది.

4. APIIC పారిశ్రామిక వ్యవస్థాపన తన అనుబంధ ప్రాజెక్టుల అభివృద్ధి చేసుకోవడం కోసం తొలి పర్యావరణ పరీక్ష (IEE) అనే ఒక పర్యావరణ పరిరక్షణ అంచనా నివేదికను VCICDP కి ప్రతిపాదించబడినట్టిది. నాయుడుపేట ఎకనామిక్ జోన్ ప్రతిపాదిత వినియోగ సేవలు పెంపొందించుట IEE కి వర్తిస్తుంది.

ఈ IEE లక్ష్యాలలో, (i) క్లిష్టమైన వాస్తవాలను, వాటిలో ప్రాముఖ్యత కలిగినవాటిని కనుగొనడం మరియు సిఫారసు చేసిన చర్యలను తెలియపరచుట; Ii) చేపట్టిన పర్యావరణ అంచనాలతో కూడిన జాతీయ మరియు స్థానిక చట్టపరమైన మరియు సంస్థాగత ముసాయిదాను అందించుట; iii) అప్పటికే ప్రభావములో ఉన్న అనుబంధ ప్రాజెక్టు ప్రాంతాల భౌగోళిక, పర్యావరణ, సాంఘిక మరియు తత్కాల పరిస్తితి, సంబంధిత సౌకర్యాల యొక్క సమాచారాన్ని అందించుట; (iv) ప్రభావములో ఉన్న అనుబంధ ప్రాజెక్టు ప్రాంతాల అనుకూల మరియు ప్రతికూల, ప్రత్యక్ష మరియు పరోక్ష భౌతిక, జీవ, సమాజ ఆర్థిక మరియు భౌతిక సాంస్కృతిక వనరులకు సంబంధించిన అంచనా చేయుట; v) నష్ట తీవ్రత నివారణ చర్యలు మరియు తగ్గించ సాధ్యం కాని ఏమైనా అవశేష ప్రతికూల ప్రభావాలను తెలుసుకోనుట; (vi) స్టేక్ హోల్డర్లు నిమగ్నము చేయడానికై ప్రాజెక్ట్ డిజైన్ సందర్భంగా చేపట్టిన ప్రక్రియను మరియు అనుకున్న రీతిలో సమాచార వెల్లడి చర్యలను మరియు బాధిత వ్యక్తులతో సంప్రదింపులను చేపట్టు ప్రక్రియను వివరించుట మరియు ప్రాజెక్టు అమలులో వారు పాల్గొనేలా సానుకూలపరచుట; (vii) పర్యావరణ పనితీరు పై ఫిర్యాదుల పరిష్కరించటానికి అనుబంధ ప్రాజెక్టు యొక్క ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగ విధానం గురించి వివరించుట; (viii) పర్యావరణ ప్రతికూల ప్రభావాల వలన కలిగే నష్టాల తీవ్రతను నివారించుట, తీవ్రత తగ్గించుట లేదా నష్ట పరిహారం చెల్లించుట

వంటి చర్యలు గురించి తెలియచేయుట; (ix) తప్పనిసరి పరిస్థితులను ప్రారంభదశలోనే పర్యవేక్షణ చర్యలు మరియు నివేదన పద్ధతులు ద్వారా నిర్ధారించి నివారణ చేసే విధానాలు; మరియు (x) నష్టనివారణ మరియు పర్యవేక్షణ వంటి చర్యలుపై ఎవరు బాధ్యులు అనేది గుర్తించుట.

5. నిర్మాణానికి ముందు మరియు మెరుగైన మౌలిక సదుపాయాలకు సంబంధించి తీవ్ర వ్యతిరేక ప్రభావాలను గుర్తించారు, కానీ అనుబంధ ప్రాజెక్టు లేదా ప్రాంతాల పరంగా ఎటువంటి శాశ్వత పర్యావరణ ప్రభావాలు గుర్తించలేదు. నష్ట నివారణ చర్యల్లో ఆమోదయోగ్యమైన స్థాయికి అన్ని ప్రతికూల ప్రభావాలు తగ్గించడానికి అభివృద్ధి చేయబడ్డాయి. ఈ ఇంజనీరింగ్ అంశాలకు సంబంధించినవి బాధ్యతగల నిపుణులతో చర్చించబడ్డాయి మరియు దీని ఫలితంగా కొన్ని విధానాలు ఇప్పటికే మౌలిక వసతుల నమూనాలో చేర్చబడ్డాయి. ఈ ప్రభావాల మరియు వాటి ప్రాముఖ్యతల సంఖ్య ఇప్పటికే రూపకల్పన సవరణల ద్వారా తగ్గించబడిందని దీని అర్థం.

6. ప్రజాభిప్రాయము మరియు సూచిత సలహా ఈ రెండు సంబంధిత ప్రజా భాగస్వామ్య ప్రక్రియలో వాటాదారులను అనుబంధ ప్రాజెక్టు రూపకల్పన మరియు అమలులో తీసుకొనదలచినట్లు ప్రాజెక్ట్ వివరంగా రూపకల్పన మరియు IEE ఖరారు సమయంలో పరిగణించబడింది. బాధిత ప్రజలు సంప్రదింపుల కోసం సమాచార బహిర్గత చర్యలు మరియు సంబంధిత ప్రక్రియలు ప్రాజెక్ట్ అమలు సమయంలో వారు పాల్గొనడానికి సులభతరం అయ్యేలా సానుకూలం చేయడమైనది.

7. అనుబంధ ప్రాజెక్టు ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం పౌరులు తమకు జరిగిన అన్యాయాలకు పరిష్కారం కోసం ఒక వేదిక అందించడానికి మరియు పర్యావరణ పనితీరు గురించి ఫిర్యాదులు పరిష్కరించటానికి అనియత మరియు నియత చానెల్స్, సమయ నిర్దేశ విధానంతో మరియు ఇతర యంత్రాంగం పనిచేయడమైనది.

8. చక్కని పర్యావరణపరంగా సరియైన అనుబంధ ప్రాజెక్ట్ నిర్మాణము మరియు APIIC, PMU, PMSC మరియు కాంట్రాక్టర్లు మధ్య సమర్ధవంతమైన కమ్యూనికేషన్ ఉండేటట్లు EMP మార్గనిర్దేశం చేస్తుంది. (i) కార్యకలాపాలు ఒక బాధ్యతాయుతంగా మరియు హానికరం కాని పద్ధతిలో చేపట్టేటట్లు EMP నిర్ధారిస్తుంది; (i) సైట్ యందు పర్యావరణ పనితీరు యొక్క కొలత మరియు పర్యవేక్షణ ప్రారంభించడానికి ఒక అనుకూల, సాధ్యమైన మరియు ఆచరణలోఉన్న పని సాధనం అందిస్తుంది; (Ii) అనుబంధ ప్రాజెక్ట్ కోసం నిర్వహించిన అన్వేషణలు మరియు పర్యావరణ అంచనా సిఫారసుల అమలు చేయుటకు సరైన మార్గనిర్దేశం మరియు నియంత్రణ చేయటం; (iii) అనుబంధ ప్రాజెక్ట్ పై పర్యావరణ ప్రభావం తగ్గించడానికి సహకరించే నిర్దిష్ట చర్యల అవశ్యకతకు సంబందించిన వివరాలు; మరియు (iv) భద్రత సిఫార్సులకు కట్టుబడి ఉండేలా.

9. కాంట్రాక్టర్, APIIC సమీక్ష మరియు అనుమతి కొసం, సైట్ పర్యావరణ ప్రణాళిక (SEP)తొ సహా (i) ప్రతిపాదిత సైట్లు / స్థానాలు నిర్మాణ పనులు కోసం శిబిరాలు, నిల్వ ప్రాంతాలు, దూర రహదారులు, నిర్దేశిత ప్రాంతాలు, గట్టియైన మరియు హానికారక వ్యర్థాలను పారవేయు ప్రాంతాలు కొసం; (ii) ఎటువంటి గణనీయమైన

పర్యావరణ ప్రభావాలు పడకుండా నిర్దిష్ట తీవ్రత తగ్గించే చర్యలు తీసుకొనేలా EMP నిర్ధారించకొవాలి; (iii) SEP ప్రకారం పర్యవేక్షణ కార్యక్రమాన్ని; మరియు (iv) SEP అమలు కోసం బడ్జెట్. SEP అనుమతి లేకుండా ఏ విధమైన పనులు చేపట్టడానికి వీలులేదు.

10. EMP /ఆమోదం పొందిన SEP యొక్క ఒక నకలు ప్రతిని ఎల్లప్పుడు నిర్మాణప్రాంతంలో ఉంచబడుతుంది. సైటు లో పనిచేస్తున్న కాంట్రాక్టర్లు అందరూ EMP కి కట్టుబడి ఉండే విధంగా చేస్తూ, బిడ్ మరియు ఒప్పందం పత్రాల్లో వారిని చేర్చడమైనది. అసమ్మతి, లేదా ఏరకమైన విచలనం, ఈ పత్రంలోని పరిస్థితులను పాటించకపోవటం సమ్మతికి సంబంధించిన ఒక వైఫల్యమును ఏర్పరుస్తుంది.

11. అనుబంధ ప్రాజెక్ట్ గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని కలిగించే అవకాశం ఉండదు ఎందుకంటే: (i) చాలా వరకు వ్యక్తిగత భాగాలు ప్రధానంగా, సూటిగా నిర్మాణ మరియు నిర్వహణకు పరిమితం కావటం, కావున దాని ప్రభావం ప్రాంతీయంగా ఉంటుంది; (Ii) అనుబంధ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో చాలా సందర్భాలలో అంచనా నియమాలు, నిర్మాణ ప్రక్రియకు ప్రాంతాలకు సంబంధంచిన ప్రక్రియలు, కొన్ని నిర్మాణ ప్రాంతాల్లో అవరోధాలు, మట్టి తీయుట మరియు నిల్వ చేయుట మరియు ప్రమాదకర వ్యర్థాలను రవాణా; మరియు (iii) పారిశ్రామిక ప్రాంతంలో ఉన్నందున మరియు భూగోళ జీవవైవిధ్యాలపై ప్రత్యక్ష ప్రభావం చూపదు. తీవ్ర ప్రతికూల ప్రభావాలు ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం మరియు ఆపరేషన్ లతో ముడిపడి ఉన్నాయి. సరైన ఇంజనీరింగ్ డిజైన్ పొందుపరచడం ద్వారా లేదా తీవ్రత తగ్గించే చర్యలు మరియు విధానాలు అనువర్తింపచేయటం జరుగుతుంది.

ప్రతిపాదిత నాయుడుపేట క్లస్టర్ లో నాయుడుపేట MPSEZ, IP- నాయుడుపేట మరియు IP-అత్తివరం ప్రాంతాలు ఉంటాయి. పర్యావరణ అనుమతి (EC) క్లస్టర్ యొక్క ప్రతి భాగానికీ విడి విడిగా వర్తింపజేయడమైనది. నాయుడుపేట MPSEZ కు పర్యావరణ క్లియరెన్స్ లభించింది. IP-అత్తివరం కోసం MoEF&C యందు గల పర్యావరణ మూల్యాంకనం కమిటీ ప్రాజెక్ట్ యొక్క పర్యావరణ క్లియరెన్సు జారీ కోసం సిఫారసు చేసింది మరియు అందుకు సంబంధించిన ఆదేశాలుకై ఎదురుచూస్తోంది. కాగా, IP - నాయుడుపేట కోసం, ప్రజా విచారణను సెప్టెంబర్ 20, 2016 న జరిపి దాని ఆధారంగా డ్రాఫ్ట్ EIA నివేదికను నవీకరించడం మరియు ఆమోదం కోరుతూ MoEF&C కు సమర్పించడం జరుగుతుంది.

12. అందువలన ADB SPS ప్రకారం, అనుబంధ ప్రాజెక్టును పర్యావరణ పరంగా బి కేటగిరిగా వర్గీకరించడమైనది కాబట్టి పర్యావరణ ప్రభావపు అంచనా చేయవలసిన అవసరం లేదు.